


దేశ వ్యాప్తంగా 2018 జనవరి 26న 69వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేశంలో తొలిసారి ఈ వేడుకకు 10 ఆసియాన్ దేశాల నాయకులు హాజరయ్యారు.

**రిపబ్లిక్ డే కు ముఖ్య అతిథులుగా హాజరైన 10 దేశాల నాయకులు**

| | | |
|---|---|---|
| 1. | మయన్మార్ స్టేట్ కౌన్సిలర్ | ఆంగ్‌సాన్ సూకీ |
| 2. | వియత్నాం ప్రధానమంత్రి | గుయెన్ జువాన్ |
| 3. | ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు | రోడ్రిగో డ్యుటెర్ట్ |
| 4. | థాయ్‌లాండ్ ప్రధాని | ప్రయుత్‌చాన్ ఓచా |
| 5. | సింగపూర్ ప్రధాని | లీ సియాన్ లూంగ్ |
| 6. | బ్రూనై సుల్తాన్ | హసనల్ బొల్కాయ్ |
| 7. | ఇండోనేషియా అధ్యక్షుడు | జోకో విడోడ్ |
| 8. | మలేషియా ప్రధాని | నజీబ్ రజాక్ |
| 9. | లావోస్ ప్రధాని | తాంగ్లోన్ సిసోలిత్ |
| 10. | కంబోడియా ప్రధాని | హన్‌సెన్ |

- గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో మొత్తం 23 శకటాలు పాల్గొన్నాయి. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 14 శకటాలూ వీటిలో ఉన్నాయి.
- వేడుకలను వీక్షించేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 61 మంది గిరిజన అతిథుల్ని భారత ప్రభుత్వం ఈసారి ఆహ్వానించింది. సాహస బాలల పురస్కారాలు పొందినవారిలో 15 మంది చిన్నారులు కవాతులో పాల్గొన్నారు.
- కవాతులో తొలిసారిగా పాల్గొన్న బీఎస్ఎఫ్ మహిళా సిబ్బందితో కూడిన 'సీమా భవాని' బృందం వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.
- భారత సైన్యానికి చెందిన టీ-90 ట్యాంక్ (భీష్మ), బాల్‌వే మెషీన్ పికెట్, బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థ, అస్త్రాల జాడను గుర్తించే రాడార్ (స్వాతి), వంతెన నిర్మాణ ట్యాంక్ టీ-72, మొబైల్ బేస్ ట్రాన్సీవర్ స్టేషన్, ఆకాష్ క్షిపణి వ్యవస్థలను ప్రదర్శించారు.
- రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ దివంగత ఎయిర్‌ఫోర్స్ గార్డ్ కమాండో కార్పోరల్ జ్యోతి ప్రకాష్ నిరాలాకు ప్రకటించిన అశోకచక్ర పురస్కారాన్ని గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన భార్య సుష్మ, తల్లి మాలతీదేవికి అందజేశారు. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులతో పోరాటంలో నిరాలా ప్రాణాలు కోల్పోయారు.

